# ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి

## 1999 లోని 3వ నిబంధన

**(ఆంధ్రప్రదేశ్ అసాధారణ రాజపత్రము 2వ భాగంలో 22.7.1999 న ప్రచురించబడినది)**

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్కరణ చట్టము, 1998 (1998 లోని 30వ చట్టము) లోని 54వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) మరియు ఉప-పరిచ్ఛేదము (2) లోని ఖండము (బి) మరియు 8వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము లు (2) మరియు (4) ల ద్వారా లభించిన అధికారములను వినియోగిస్తూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి రాష్ట్రప్రభుత్వము యొక్క ముందస్తు ఆమోదముతో ఈ క్రింది నిబంధనను జారీచేయడమైనది.

**3/1999 కు మొదటి సవరణ నిబంధన**

**(ఈ సవరణ నిబంధన 25.4.2006 తేదీన అమలులోనికి వచ్చినది)**

**ఉపోద్ఘాతము:**

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఇందులో ఇటు పిమ్మట "మండలి" గా పేర్కొనబడును). ది.22.7.1999 న ఆంధ్రప్రదేశ్ రాజపత్రములో, మండలి అధికారులు మరియు సిబ్బందికి సంబంధించి పదవుల వర్గీకరణ, అధికారులు మరియు సిబ్బంది సంఖ్య, ప్లేస్‌మెంట్, ఉద్యోగ నియామకము మరియు ఇతర షరతులు, అర్హతలు మున్నగు వాటిని తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (అధికారులు మరియు సిబ్బంది నియామక పద్ధతి మరియు ఉద్యోగ షరతులు) నిబంధనలు, 1999 (1999 లో 3వ నిబంధన) ను జారీచేసినందుననూ;

ఉప-సంచాలకులు (ప్రసార మాధ్యం) పోస్టును మండలి కార్యదర్శికి కార్యనిర్వాహక సహాయకుడుగా మార్చుటకు మండలి ప్రతిపాదించినందుననూ;

మండలి చేసిన ఈ ప్రతిపాదనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 3 / 1999 నిబంధనను సవరించుటకు లోబడి వారి లేఖ నం.4036 / పి.ఆర్.III (1) / 2005, తేదీ 21.2.2006 ద్వారా వారి అంగీకారమును తెలియజేసినందుననూ;

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్కరణ చట్టము, 1998 లోని 54వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదములు (1) మరియు (2) (బి) మరియు 8వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదములు (2) మరియు (4) మరియు కేంద్ర విద్యుత్ చట్టము, 2003 లోని పరిచ్ఛేదములు 91 (2) మరియు ఖండము 4 (1) మరియు 1999 లోని 3వ నిబంధనకు గల అనుబంధము-1 ద్వారా లభించిన అధికారములను మరియు ఈ విషయములో తమకు వీలు కలిగించే అన్ని ఇతర అధికారములను వినియోగించుచూ, మండలి సదరు 3/1999 నిబంధనకు సవరణ నిబంధనను జారీచేయడమైనది.

## ప్రధాన నిబంధన 3 / 1999

### (ఈ నిబంధనలో సవరణ నిబంధనలను పొందుపరచడమైనది)

### ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి అధికారులు / సిబ్బంది ఉద్యోగ నిబంధనలు

### అధ్యాయము - 1

### సాధారణ విషయములు

**సంగ్రహనామము**

1. (1) ఈ నిబంధనలను ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (అధికారులు మరియు సిబ్బంది నియామక పద్ధతి మరియు సేవా షరతులు) నిబంధనలు, 1999 అని పేర్కొనవచ్చును.

(2) ఈ నిబంధనలు ఆంధ్రప్రదేశ్ రాజపత్రములో ప్రచురించబడిన తేదీ నుండి అమలులోనికి వచ్చును.

**వర్తింపు**

2. ఈ నిబంధనలలోని 4వ నిబంధనలో తెలిపిన ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి యొక్క అధికారులు / సిబ్బంది అందరికీ ఈ నిబంధనలు వర్తించును.

**నిర్వచనములు:**

3. ఈ నిబంధనలో సందర్భము లేక విషయమును బట్టి ఏదేని వ్యతిరేక అర్థము ఉన్ననే తప్ప;--

(ఏ) "చట్టము" అనగా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్కరణ చట్టము, 1998 అని అర్థము;

(బి) "నియామకప్రాధికారి" అనగా,-

(i) 4వ నిబంధన యొక్క ఉప-నిబంధన (ఏ) లో తెలిపిన ఉద్యోగాలకు సంబంధించి "అధ్యక్షులు"; మరియు

(ii) 4వ నిబంధన యొక్క ఉప-నిబంధన (బి) లో తెలిపిన ఉద్యోగాలకు సంబంధించి "సంచాలకులు (పరిపాలన)" అని అర్థము;

(సి) "కమీషనరు" అనగా మండలి అధ్యక్షులు లేక ఎవరేని సభ్యుడు అని అర్థము;

(డి) "సమర్థ ప్రాధికారి" అనగా అధ్యక్షులు మరియు ఈ నిబంధనలననుసరించి అట్టి ప్రయోజనము నిమిత్తం మండలిచే ఆయా సమయములందు నియోగించబడిన మండలిలోని అట్టి ఇతర అధికారులు అని అర్థము;

(ఇ) "అధ్యక్షులు" అనగా మండలి యొక్క అధ్యక్షులు అని అర్థము;

(ఎఫ్) "సభ్యుడు" అనగా మండలి యొక్క సభ్యుడు అని అర్థము;

(జి) "కృత్యము" అనగా ఇందులో మండలి చేయు అన్ని పనులు మరియు మండలికి సంబంధించిన కార్యకలాపములు చేరి యుండును;

(హెచ్) “సేవ” అనగా మండలి సిబ్బంది / అధికారుల సేవ అని అర్థము;

(ఐ) “సంవత్సరము” అనగా క్యాలండరు సంవత్సరము అని అర్థము; మరియు

(జె) ఈ నిబంధనలలో ఉపయోగించబడి, నిర్వచించబడని పదములు మరియు పదబంధములు, సందర్భము అన్యథా కోరిననే తప్ప, చట్టములో వాటికి ఒసగిన అర్థమునే కలిగియుండును.

## అధ్యాయము - 2

## అధికారులు & సిబ్బంది ఉద్యోగాలను మరియు సంఖ్యను తరగతులుగా విభజించుట

4. i) మండలి అధికారులు మరియు క్రింది సిబ్బందిని ఈ క్రింది విధముగా తరగతులుగా విభజించి మరియు ప్రతి తరగతికి ఎదురుగా ఉద్యోగాల సంఖ్యను తెలుపడమైనది:

**(ఏ) అధికారులు:**

| | | |
|---|---|---|
| (i) | మండలి కార్యదర్శి | - 1 |
| (ii) | సంచాలకులు (ఇంజనీరింగు) | - 1 |
| (iii) | సంచాలకులు (న్యాయ) | - 1 |
| (iv) | సంచాలకులు (ట్యారిఫ్) | - 1 |
| (v) | సంచాలకులు (పరిపాలన) | - 1 |
| (vi) | మండలి సలహాదారు | - 3 |
| (vii) | సంయుక్త సంచాలకులు (ఇంజనీరింగు) | - 1 |
| (viii) | సంయుక్త సంచాలకులు (న్యాయ) | - 1 |
| (ix) | సంయుక్త సంచాలకులు (ట్యారిఫ్) (ఖాతాలు & ఆర్థిక విశ్లేషణ) | - 1 |
| (x) | సంయుక్త సంచాలకులు (ట్యారిఫ్) (ఆర్థిక శాస్త్రము) | - 1 |
| (xi) | సంయుక్త సంచాలకులు (ట్యారిఫ్) (ఇంజనీరింగు) | - 1 |
| (xii) | సంయుక్త సంచాలకులు (సమాచార సాంకేతిక శాస్త్రం) | - 1 |
| (xiii) | ఉప-సంచాలకులు / ప్రసారణ | - 1 |
| (xiv) | ఉప-సంచాలకులు / పంపిణీ | - 2 |
| (xv) | ఉప-సంచాలకులు / న్యాయ | - 2 |
| (xvi) | ఉప-సంచాలకులు / ట్యారిఫ్ (ఖాతాలు & ఆర్థిక విశ్లేషణ) | - 1 |
| (xvii) | ఉప-సంచాలకులు / ట్యారిఫ్ (ఆర్థిక శాస్త్రము) | - 1 |
| (xviii) | ఉప-సంచాలకులు / ట్యారిఫ్ (ఇంజనీరింగు) | - 1 |

(xix) ఉప-సంచాలకులు (సమాచార సాంకేతిక శాస్త్రం) - 1

(xx) ఉప-సంచాలకులు / సిబ్బంది - 1

(xxi) ఉప-సంచాలకులు / చెల్లింపులు & ఖాతాలు - 1

(xxii) ఉప-సంచాలకులు / వినియోగదారుల సహాయం - 1

* (xxiii) మండలి కార్యదర్శికి కార్యనిర్వాహక సహాయకుడు - 1

* 25.4.2006 తేదీన మొదటి సవరణ ద్వారా మార్చబడినది.

(xxiv) సిబ్బంది పాలన అధికారి - 1

**(బి) సహాయక సిబ్బంది:**

| | | | |
|---|---|---|---|
| (i) | ఆంతరంగిక కార్యదర్శి | - | 3 |
| (ii) | గణాధికారి | - | 1 |
| (iii) | భద్రతా అధికారి | - | 1 |
| (iv) | జూనియర్ సిబ్బంది పాలనా అధికారి | - | 1 |
| (v) | క్యాషియరు | - | 1 |
| (vi) | స్టెనో-కం-కంప్యూటరు ఆపరేటరు | - | 8 |
| (vii) | వ్యక్తిగత సహాయకుడు | - | 5 |
| (viii) | క్లర్కు-కం-కంప్యూటరు ఆపరేటరు | - | 7 |
| (ix) | లైబ్రేరియన్ | - | 1 |
| (x) | రిసెప్షనిస్టు | - | 1 |
| (xi) | టెలిఫోను ఆపరేటరు | - | 2 |
| (xii) | మెస్సెంజరు | - | 1 |
| (xiii) | కేర్‌టేకరు | - | 1 |
| (xiv) | డ్రైవర్లు | - | 3 |
| (xv) | అటెండర్లు * (ఆఫీసు సబార్డినేట్లు) | - | 10*5/2013 |
| (xvi) | సెక్యూరిటీగార్డులు | - | 7 |

(ii) అధికారులు మరియు సిబ్బంది మండలి ద్వారా (i) క్రమబద్ధంగా, (ii) ఒప్పందపు సేవలపై మరియు (iii) ప్రభుత్వ శాఖల నుండి లేక ఇతర కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వ సంస్థల నుండి డిప్యుటేషను పైన నియమించబడవచ్చును.

(iii) ఉప-ఖండము (i) క్రింద సిబ్బంది సంఖ్య ఆమోదమును, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు మరియు సంస్థలలో నియామకముల క్రమబద్ధీకరణకు సంబంధించిన 1994 లోని 2వ చట్టము యొక్క పరిచ్ఛేదము 10 (1) క్రింద ఉద్యోగాలను సృష్టించుట కొరకైన ఆమోదముగా కూడా భావించవలెను.

5. నిబంధన 4 లోని ఖండములు (ఏ) మరియు (బి) లలో ఉన్నదేదియూ, అన్ని తరగతులలో లేక ఉద్యోగాలలో పనిచేయుచున్న అధికారులు / సిబ్బందిని అందరినీ, అన్ని సమయములందు మండలి కలిగి యుండునట్లు కోరు విధముగా అన్వయించబడరాదు.

## అధ్యాయము - 3

## పోస్టులలో ఉంచుట అధికారులను ఉద్యోగంలో ఉంచుట

6. (ఏ) ఎప్పుడైననూ, ఒక అధికారి / సిబ్బందిని ఒక ఉద్యోగంలో ఉంచుటకు మండలి నిర్ణయించవలెను.

(బి) ఒక అధికారిని మరొక ఉద్యోగానికి అదనపు చార్జిని కలిగియుండుటకు అనుమతించవచ్చును. దీని కొరకు అమలులో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నియమాల ప్రకారం భత్యమును చెల్లించవలెను.

## అధ్యాయము - 4

## నియామకము మరియు ఇతర సేవా షరతులు

**నియామకము**

7. (ఏ) అధికారులు / సిబ్బంది ఉద్యోగాలకు నియామకములన్నీ నిబంధన 3 యొక్క ఉప-నిబంధన (బి) లో తెలిపిన ప్రాధికారి చేయవలెను.

(బి) ఈ నిబంధనలు ప్రారంభమగుటకు ముందు మండలిలో పనిచేస్తున్న వ్యక్తులు, వారి వయస్సుతో సంబంధము లేకుండా అయితే నిబంధనలలో తెలిపిన వయోపరిమితికి లోబడి, నేరుగా నియామకము కొరకు వెలుపలి వ్యక్తులతో పాటుగా పరిగణించబడుటకు అర్హులై ఉందురు. అయితే, ఆ ఉద్యోగం కొరకు నిర్ణయించిన అర్హతను కలిగియుండవలెను.

(సి) నేరుగా నియమించబడు వ్యక్తి ఆరోగ్యవంతుడై ఉండవలెను. నేరుగా నియమించబడిన ప్రతి అభ్యర్థి మెడికలు బోర్డు ద్వారా పరీక్షింపబడవలెను. మెడికలు బోర్డు సంతృప్తి చెందని అభ్యర్థి రెగ్యులర్‌గా నియమించబడరాదు. ఈ షరతు (i) ఒప్పందంపై తీసుకొన్న; (ii) డిప్యుటేషనుపై తీసుకొన్న; (iii) మండలిలో చేరుటకు ముందు అంతకు ముందే ప్రభుత్వ సంస్థలో పనిచేయుచున్న వారికి వర్తించదు.

(డి) నియమించబడు అభ్యర్థి, ఈ నిబంధనలలోని అనుబంధం - 1 & అనుబంధం - 2 లలో ఉద్యోగాల వారీగా తెలిపినట్లుగా అవసరమైన అర్హతలు మరియు అనుభవము కలిగియుండవలెను. అయితే, తగిన అభ్యర్థులు లభించని యెడల, మండలి, కారణములను వ్రాసి యుంచిన మీదట, సముచితమైన సందర్భములలో, ఉద్యోగాలకు మరియు వ్యక్తులకు సంబంధించి నియామకపు అర్హతలను సడలించవచ్చును.

(ఇ) నియామకములన్నీ, మండలి, ఆయా సమయములందు నిర్ణయించు విధంగా అభ్యర్థి నడత మరియు పూర్వ వర్తనల సరి నిరూపణకు లోబడి యుండును.

**ఎంపిక సంఘం:**

8. (ఏ) ఉప-నిబంధన 4 (i) (ఏ) లోని అధికారుల కొరకైన ఎంపిక సంఘం మండలి అధ్యక్షులు మరియు సభ్యులతో కూడి యుండవలెను. మండలి అవసరమని భావించినట్లయితే,

ఎంపిక సంఘం సభ్యునిగా ఒక విశిష్ట వ్యక్తిని / నిపుణునిని సభ్యుడుగా కో-ఆప్ట్ చేసుకొనవలెను. మండలి అధ్యక్షులు ఎంపిక కమిటీకి కూడా అధ్యక్షులుగా ఉందురు.

(బి) ఉప-నిబంధన 4 (i) (బి) లోని సహాయక సిబ్బంది కొరకైన ఎంపిక సంఘం, సంచాలకులు (పరిపాలన), సంయుక్త సంచాలకులు / ఉప-సంచాలకులు మరియు ఉప-సంచాలకులు, సిబ్బంది / సిబ్బంది అధికారితో కూడి యుండవలెను. సంచాలకులు (పరిపాలన) ఎంపిక సంఘానికి అధ్యక్షుడుగా ఉండును.

(సి) (i) ఎంపిక సంఘం అవసరమైనపుడు సమావేశము కావలెను.

(ii) సంచాలకులు (పరిపాలన) ఉద్యోగం ఖాళీగా ఉన్నయెడల, 4వ నిబంధనలోని ఉప-నిబంధనలు (ఎ) & (బి) లలో తెలిపిన ఉద్యోగాల నియామకము కొరకు అతని తరుపున వ్యవహరించుటకు మరియు నిబంధన 4 (i) యొక్క ఉప-నిబంధన (బి) లో తెలిపిన ఉద్యోగాల కొరకు నియామక ప్రాధికారిగా వ్యవహరించుటకు మండలి తగిన వ్యక్తిగా భావించిన వ్యక్తికి తాత్కాలికంగా అధికారమునీయవచ్చును.

**వయోపరిమితి:**

9. నిబంధన 4 (i) (బి) లో తెలిపిన ఉద్యోగాలకు నేరుగా నియామకము కొరకు వయోపరిమితి, ఆయా సమయములందు సవరించబడిన విధంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నియమాల ప్రకారం ఉండవలెను. అయితే, మిగిలిన సిబ్బందికి సంబంధించి, వారిని నియామకము కొరకు తీసుకొనుటకు గరిష్ట వయోపరిమితి ఏదీ లేదు. పదవీ విరమణ వయస్సు నిండిన వ్యక్తులను ఒప్పందపు పద్ధతిపై మాత్రమే మండలిలో నియమించవలెను.

**నియామకము కొరకు దరఖాస్తు:**

10. (ఏ) మండలి, తాము సబబని భావించునట్టి రీతిలో నేరుగా నియామకము ద్వారా భర్తీ చేయబడు ఖాళీల సంఖ్యను ప్రకటించి, వాటి నియామకము కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరవలెను.

(బి) ప్రతి అభ్యర్థి తన దరఖాస్తును నిర్ణీత నమూనా పత్రంలో నిర్ణీత రుసుము మరియు దస్తావేజులను జతపరుస్తూ, సంచాలకులు (పరిపాలన) లేక మండలిచే నియుక్తుడైన ఎవరేని ఇతర అధికారికి ప్రకటించినట్టి తేదీ లోపల చేరునట్లుగా సమర్పించవలెను.

(సి) దరఖాస్తుతోపాటుగా నిర్ణయించిన మొత్తమునకు డిమాండు డ్రాఫ్టును జతపరచవలెను.

**ధృవపత్రములు:**

11. అభ్యర్థి దరఖాస్తుతోపాటు ఈ క్రింది వాటిని తప్పనిసరిగా సమర్పించవలెను:-

(ఏ) అతనికి అవసరమైన విద్యార్హతలు ఉన్నట్లుగా రుజువు;

(బి) రాష్ట్ర ప్రభుత్వము / ప్రభుత్వ రంగ సంస్థలలో ఇంతకు ముందు ఏ హోదాలోనూ

పనిచేయని అభ్యర్థుల విషయంలో అతడు చివరగా చదివిన కళాశాల అధిపతి నుండి పొందిన ప్రవర్తన మరియు నడవడికకు సంబంధించిన ధృవపత్రములు; మండలిలో నియామకమునకు ముందు ప్రభుత్వేతర రంగంలో పనిచేసిన వారి విషయంలో వారి గత యజమాని నుండి అట్టి ధృవపత్రమును పొందవలెను.

(సి) వయస్సుకు సంబంధించి ఉన్నత పాఠశాల ధృవపత్రము.

(డి) ఎస్.సి; ఎస్.టి; మరియు ఓ.బి.సి; లకు చెందిన అభ్యర్థుల విషయంలో సమర్థ ప్రాధికారి నుండి పొందిన కుల ధృవీకరణ పత్రము.

**దరఖాస్తులను ప్రోసెస్ చేయుట:**

12. మండలి, అందిన దరఖాస్తులలో సక్రమంగా ఉన్నవాటిని తీసుకొని, ఖాళీల సంఖ్యను పరిగణనలోనికి తీసుకొని కుదించిన జాబితా ప్రకారం, మౌఖిక పరీక్ష నిర్వహించవలెను.

**అభ్యర్థుల ఎంపిక:**

13. ఎంపిక సమితి చేసిన సిఫారసు మీద మండలి, యోగ్యతా క్రమం ప్రకారం అభ్యర్థుల జాబితాను తయారుచేయవలెను.

**నేరుగా నియామకం చేసే కేడరులో ఎంపిక:**

14. (ఏ) ఎంపిక జాబితాలో తెలిపిన యోగ్యతా క్రమం ఆధారంగా నియామకములను చేయవలెను.

(బి) నియామకమునకు ఎంపికైన ప్రతి అభ్యర్థి, ఇంతకు ముందు ప్రభుత్వ సేవలో లేనియెడల, మెడికలు బోర్డు ద్వారా పరీక్షించబడవలెను.

**వేతన స్థిరీకరణ:**

15. ఎంపికైన అభ్యర్థుల వేతనమును, ఆ ఉద్యోగము యొక్క వేతన స్కేలులో, మండలి సముచితమని భావించు విధంగా తగిన దశ వద్ద స్థిరీకరించవచ్చును.

**అసలు ధృవపత్రములు:**

16. అభ్యర్థులందరూ, ఈ క్రింద తెలిపిన వాటి అసలు ధృవపత్రములను మౌఖిక పరీక్ష సమయంలోనూ మరియు ఎంపిక అయినట్లయితే, మరల ఉద్యోగంలో చేరుటకు ముందు సమర్పించవలెను:

(ఏ) వయస్సుకు రుజువుగా ఎస్ఎస్సి / ఎస్ఎస్ఎల్సి లేక దానికి సమానమైన పరీక్ష;

(బి) విద్యార్హతలు మరియు అనుభవమునకు సంబంధించిన దస్తావేజులు (పత్రములు);

(సి) రిజర్వుడు ఉద్యోగానికి హక్కుగా కోరుతున్నట్లయితే, కులము / ట్రైబు (తెగ) / తరగతి ధృవపత్రము.

**అర్హత నిర్ణయ కాలం:**

17. (ఏ) నేరుగా నియమించబడిన వారందరూ, వారు చేరిన తేదీ నుండి మూడు సంవత్సరముల వ్యవధిలో రెండు సంవత్సరముల పాటు అర్హత నిర్ణయకాలంలో ఉందురు. పదోన్నతి (ప్రమోషను) పొందిన వారికి సంబంధించి రెండు సంవత్సరముల వ్యవధిలో ఒక సంవత్సరము పాటు అర్హత నిర్ణయకాలంలో ఉందురు.

(బి) అర్హత నిర్ణయకాలం వ్యవధిలో ఈ క్రిందివి చేరియుండవు:–

(i) అర్హత నిర్ణయకాలం సమయంలో, ఆర్జిత సెలవు, అసాధారణ సెలవు మరియు (మెడికలు) ఆరోగ్య కారణాలపై సెలవులో గడిపిన వ్యవధి;

(ii) అధికారం పొందని గైరు హాజరు సమయం మరియు మండలి విధిగా పరిగణించని వ్యవధి.

(సి) మండలి, అర్హత నిర్ణయకాలం వ్యవధిని గరిష్టంగా ఒక సంవత్సర కాలం పాటు, ఒకటి లేక అంతకంటే ఎక్కువ విడతలలో పొడిగించవచ్చును లేక మండలి అభిప్రాయంలో ప్రొబేషనరు యొక్క పనితీరు సంతృప్తికరంగా లేని యెడల, అతనికి / ఆమెకు ఒక నెల తాఖీదు ఇచ్చి ఆ ప్రొబేషనరును సేవ నుండి తొలగించవచ్చును.

(డి) ఖండము (సి) లో తెలిపినట్లుగా ఒక ప్రొబేషనరును సేవ నుండి తొలగించినప్పుడు, ప్రొబేషనరుకు అట్టి తొలగింపుకు గాను ఏవిధమైన నష్టపరిహారము కొరకు హక్కు ఉండదు.

(ఇ) ఒక వ్యక్తి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో లేక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పబ్లికు రంగ సంస్థలో పనిచేయుచుండి, మండలిలో నియామకము కొరకు ఎంపికైనప్పుడు, మాతృ శాఖలో అతని / ఆమె ధారణ హక్కు (లీన్) మూడు సంవత్సరముల తరువాత అంతమగును.

**ఖాళీల కేటాయింపు (రిజర్వేషను):**

18. రాష్ట్ర ప్రభుత్వం యొక్క అమలులో ఉన్న ఆదేశాల ప్రకారం షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు మరియు ఇతర వెనుకబడిన కులాలకు చెందిన అభ్యర్థుల కొరకు ఖాళీలను కేటాయించవలెను.

**శిక్షణ:**

19. (ఏ) ప్రతి అధికారి, మండలి నిర్ణీత పరచిన విధంగా కార్యాలయం లోపల లేక బయట నిర్వహించిన అట్టి శిక్షణ లేక కోర్సును పొందియుండవలెను.

(బి) ఏదేని శిక్షణ పొందవలసియున్న లేక కోర్సును చేయవలసియున్న అధికారి, అట్టి శిక్షణ లేక కోర్సు పూర్తి అయిన మీదట నిర్ణీతపరచిన విధంగా మండలిలో అట్టి కాలావధి పాటు పనిచేయుటకు పూచీ పత్రంను సమర్పించవలెను. అట్టి కాలావధి, శిక్షణ లేక

కోర్సు పొందిన ప్రతి నెల లేక అందలి భాగమునకు గాను 12 నెలలకు మించకుండా మొత్తము మీద రెండు సంవత్సరములకు మించరాదు. ఆ విధంగా నిర్ణయించిన వ్యవధి పాటు మండలిలో పనిచేయనప్పుడు, ఆ అభ్యర్థి శిక్షణ కొరకు అతనిపై ఖర్చు చేసిన మొత్తమును మరియు శిక్షణ కాలావధిలో అతనికి చెల్లించిన వేతనములతో సహా తిరిగి చెల్లించవలసియుండును.

(సి) ఒక అధికారి శిక్షణ కాలంలో దుర్వర్తనతో ఆరోపించబడిన యెడల, అతడిని / ఆమెను శిక్షణ నుండి వెనుకకు రప్పించ వలెను. మరియు సముచితమైన క్రమశిక్షణా చర్యలను ప్రారంభించవలెను. మండలి ఆ విధంగా నిర్ణయించినట్లయితే, అతడు / ఆమె పైన శిక్షణ కొరకు ఖర్చు పెట్టిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా అతడిని / ఆమెను కోరవచ్చును.

**పదవీ విరమణ:**

20. మండలిలో క్రమబద్దంగా నియమించబడిన అధికారులు / సిబ్బంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వ నియమాలననుసరించి పదవీ విరమణ వయస్సు నిండిన మీదట మండలి సేవల నుండి విరమించవలెను.

## అధ్యాయము - 5

## ప్రతిఫలం మరియు ఇతర ప్రయోజనాలు

**వేతన స్కేలు:**

21. (ఏ) అధికారులు / సిబ్బంది యొక్క వేతన స్కేళ్ళను ఆయా సమయములందు నిర్ణీతపరచవలెను.

(బి) మండలి అధికారుల మరియు సిబ్బంది వేతన స్కేళ్ళను భారత ప్రభుత్వంలోని తత్సమానమైన అధికారుల శ్రేణి /స్కేలుతో సమానంగా సవరించవలెను.

(సి) మండలి అధికారులు మరియు సిబ్బంది, భారత ప్రభుత్వం లోని తత్సమానమైన అధికారుల / సిబ్బంది శ్రేణికి అనుమతించునట్టి కరువుభత్యం మొదలైనవాటికి హక్కు కలిగియుందురు.

(డి) ఇంటి అద్దె భత్యము మరియు ప్రయాణ భత్యము మండలి, ఆయా సమయములందు నిర్ణయించు ధరల ప్రకారం అర్హులైన వ్యక్తులకు మారు చెల్లింపు (రిఇంబర్స్‌మెంటు) చేయబడును.

(ఇ) డిప్యుటేషనుపై చేరే అధికారులు / సిబ్బంది అదేవిధంగా మండలిచే నియమించబడిన అధికారులు / సిబ్బంది, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారులకు / సిబ్బందికి అనుమతించబడు అన్ని రకముల వడ్డీతో కూడిన ముందు చెల్లింపు, వడ్డీ లేని ముందు చెల్లింపులకు అర్హులై యుందురు.

(ఎఫ్) డిప్యుటేషనుపై చేరే అధికారులు / సహాయక సిబ్బంది ఈ క్రింద తెలిపిన ధరల ప్రకారం డిప్యుటేషను భత్యంకు అర్హులైయుందురు:-

(i) అదే ఊరిలో అయితే మూలవేతనంపై 15% (గరిష్టంగా నెలకు రూ.3,000/- లోబడి)

(ii) ఇతర సందర్భములలో, మూలవేతనంపై 20% (గరిష్టంగా నెలకు రూ.4,000/- లోబడి)

**భవిష్యనిధికి చందా:**

22. మండలి అధికారులు మరియు సిబ్బంది, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని అధికారులు / సిబ్బందికి వర్తించునట్లుగానే, మండలిలో చేరిన తేదీ నుండి ఆంధ్రప్రదేశ్ సాధారణ భవిష్యనిధికి చందా చెల్లించుటకు అర్హులై యుందురు.

**పదవీ విరమణ ప్రయోజనాలు:**

23. (ఏ) ఫించను మరియు ఇతర ప్రయోజనాలు మండలిచే చెల్లించబడును.

(బి) మండలిలో చేరుటకు ముందు భారత ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మరియు ప్రభుత్వరంగ సంస్థలలో అధికారులు / సిబ్బంది చేసిన ఫించనుకు అనుమతించు సేవను, మండలిలో చేరిన మీదట అందులో చేసిన సేవతో పాటుగా ఫించను మరియు ఇతర పదవీ విరమణ ప్రయోజనాలను మంజూరు చేయు నిమిత్తం లెక్కలోనికి తీసుకొనవలెను. రాష్ట్ర లేక కేంద్ర ప్రభుత్వంలో అట్టి అధికారి మరియు సిబ్బంది చేసిన సేవలను, ఫించను మరియు ఇతర పదవీ విరమణ ప్రయోజనాల నిమిత్తం మండలిలో చేసిన సేవగా భావించవలెను.

**నిరంతరాయ సేవ:**

24. (ఏ) భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సందర్భానుసారంగా, ప్రభుత్వ రంగ సంస్థలలో చేసిన సిబ్బంది యొక్క సేవ కాలాన్ని, అన్ని సేవల ప్రయోజనాల నిమిత్తం నిరంతరాయంగా కొనసాగుతున్నట్లు పరిగణించాలి.

(బి) ప్రభుత్వము / ప్రభుత్వరంగ సంస్థల నుండి బదిలీపై లేక ఇతరవిధంగా మండలి సేవలో చేరే వ్యక్తి, అతను చేరే రోజుకు ప్రభుత్వం / ప్రభుత్వరంగ సంస్థలో అతని పేరున బకాయి ఉన్న రుణాలను, ముందు చెల్లింపులను మరియు బకాయి ఉన్న ఇతర మొత్తములను చెల్లించుటకు లేక చేపట్టిన బాధ్యతలను ఇతర విధంగా నిర్వర్తించుటకు అందులోని నిబంధనలు మరియు షరతుల ప్రకారం, మండలితో లేక సందర్భానుసారంగా, సంబంధిత నామ నిర్దేశితుడైన ప్రాధికారితో ఒప్పందము కుదుర్చుకొన్నట్లుగా భావించబడవలెను.

**ఒప్పంద సేవ:**

25. అనుభవజ్ఞులైన మరియు అర్హతలు కలిగిన అభ్యర్థులను పొందుట కొరకు, నిబంధన 4 (i) (ఏ) లో తెలిపిన ఉద్యోగాలను గరిష్టంగా మూడు సంవత్సరాల కాల వ్యవధికి ఒప్పందపు పద్ధతిపై భర్తీ చేయవచ్చును.

26. మండలి సముచితమైన సందర్భములలో, ప్రజాహితము దృష్ట్యా మరియు వ్రాతమూలకముగా కారణములను నమోదు చేసిన మీదట, ఉద్యోగాలలో నియామకముల కొరకు అర్హత ప్రమాణాలతో సహా ఈ నిబంధనలను సడలించవచ్చును.

**సిసిఏ మరియు ప్రవర్తన నియమాలు:**

27. ఆంధ్రప్రదేశ్ పౌర సేవలు (వర్గీకరణ, నియంత్రణ మరియు విజ్ఞప్తి) నియమాలు, 1991 మరియు ఆంధ్రప్రదేశ్ పౌర సేవల ప్రవర్తనా నియమాలు, 1964 ఆయా సమయములందు సవరించబడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించునట్లుగానే మండలి ఉద్యోగులకు కూడా వర్తించవలెను.

28. మండలి యొక్క అధికారులు, ఉద్యోగులకు సంబంధించి నియామక ప్రాధికారి, క్రమశిక్షణాప్రాధికారి, అప్పిలేటు ప్రాధికారి మరియు సమీక్షాప్రాధికారి, మండలి ఇతర విధంగా నిర్ధారించే వరకూ, అనుబంధము-3 లో తెలిపినట్లుగానే ఉందురు.

29. పై నిబంధనలలో నిర్దిష్టంగా తెలుపబడని ఏదేని సేవల విషయానికి సంబంధించి, మండలి ఉద్యోగులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల యొక్క సేవల నిబంధనల ద్వారా వ్యవహరించబడవలెను.

**అర్థాన్వయము:**

30. ఈ నిబంధనల యొక్క అర్థాన్వయమునకు సంబంధించి ఏదేని ప్రశ్న ఉత్పన్నమైనప్పుడు, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి యొక్క అధ్యక్షులు చేసిన అర్థాన్వయమును తాత్కాలికంగా పరిగణించాలి.

**చిక్కులను తొలగించుటకు అధికారము:**

31. ఈ నిబంధనలను అమలు పరచుటలో ఏర్పడిన ఏదేని చిక్కును తొలగించుటకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఉత్తరువు ద్వారా తాము అవసరమని భావించు విధంగా అట్టి నిబంధనలను చేయవచ్చును లేక అట్టి ఆదేశములను ఇవ్వవచ్చును.

## అనుబంధం - 1
## మండలి అధికారులకు అర్హతలు

| ఉద్యోగము | కావలసిన కనీస అర్హత | ఉండదగు అదనపు అర్హతలు |
|---|---|---|
| 1. మండలి | (ఏ) గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయము కార్యదర్శి పట్టా<br>(బి) ఇంజనీరింగులో 20 సంవత్సరములు లేక 15 సంవత్సరముల అనుభవము. ఇందులో యాజమాన్య స్థాయిలో 5 సంవత్సరములు.<br>(సి) క్లిష్టమైన సమస్యలను పరిష్కరించటంలో ప్రత్యక్ష సామర్థ్యం.<br>(డి) సిబ్బంది యాజమాన్యము, ఆదాయ వ్యయాల అంచనా మరియు ప్రోజెక్టులలో వృత్తిపరమైన గణనీయ అనుభవము.<br>(ఇ) వ్రాతపూర్వకమైన మరియు మౌఖికమైన భావ ప్రకటనా నైపుణ్యాలు. | (ఏ) ప్రభుత్వ సంస్థలో పనిచేసిన అనుభవము<br>(బి) క్రమబద్ధమైన పరిశ్రమలో లేక లేక విద్యుత రంగంలో క్రమబద్ధ సంస్థలో పరిజ్ఞానము లేక అనుభవము. |
| 2. సంచాలకులు | (ఏ) ఎలక్ట్రికలు / విద్యుత్ ఇంజనీరింగులో డిగ్రీ (ఇంజనీరింగు)<br>(బి) 20 సంవత్సరముల ఇంజనీరింగు అనుభవము ఇందులో కనీసం 5 సంవత్సంములు ఉత్పాదన, ప్రసారణ పంపిణీకి సంబంధించిన పెద్ద విద్యుత్ సంస్థలలో యాజమాన్య స్థాయిలో అనుభవము.<br>(సి) వ్రాతపూర్వకమైన మరియు మౌఖికమైన మంచి భావప్రకటనా నైపుణ్యాలు. | ఏ) పనితీరు ప్రమాణాలను ఏర్పరచి, నిశితంగా సమీక్షించే అనుభవము.<br>బి) విద్యుత్ చట్టాలకు సంబంధించిన మంచి పరిజ్ఞానము. |

| | | |
|---|---|---|
| 3. సంచాలకులు (న్యాయ) | (ఏ) గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయము / న్యాయ పాఠశాల నుండి న్యాయశాస్త్రం లో పొందిన పట్టా.<br>(బి) న్యాయవాదిగా ప్రాక్టీసు చేయుటకు అర్హత<br>(సి) 15 సంవత్సరముల వృత్తిపరమైన అనుభవము లేక కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వంలో జిల్లా న్యాయమూర్తిగా అదేవిధమైన అనుభవము<br>(డి) వ్రాతపూర్వకమైన మరియు మౌఖికమైన మంచి భావప్రకటనా నైపుణ్యాలు<br>(ఇ) వాణిజ్య చట్టాలపై ప్రత్యేకమైన నైపుణ్యము. | (ఏ) విద్యుత్ రంగంలో పరిజ్ఞానము.<br>(బి) వాణిజ్యపరమైన వివాదాలలో న్యాయ సలహా ఇచ్చే అనుభవము.<br>(సి) దీనికి సంబంధించి న్యాయస్థానంలో వ్యాజ్యాలలో అనుభవము.<br>(డి) పరినియమములు (స్టాట్యూట్స్) మరియు / లేక నిబంధనలు (రెగ్యులేషన్సు) కు సంబంధించి డ్రాఫ్టింగులో అనుభవము.<br>(ఇ) ఒప్పందపు మరియు / లేక పరిపాలనా చట్టంలో అనుభవము. |
| 4. సంచాలకులు (ట్యారిఫ్) | (ఏ) అర్థశాస్త్రంలో డాక్టరేటు లేక ఎలక్ట్రికలు / విద్యుత్ ఇంజనీరింగులో పట్టా<br>(బి) వృత్తిపరంగా ఆర్థిక శాస్త్రవేత్తగా లేక వృత్తి పరమైన ఇంజనీరుగా 15 సంవత్సరముల అనుభవము. ఇందులో కనీసం 5 సంవత్స రములు సిబ్బంది యాజమాన్యములో అనుభవము ఉండవలెను.<br>(సి) ప్రజా సంస్థలలో ట్యారిఫ్‌లను అభివృద్ధి చేయటంలో అనుభవము. | (ఏ) వాణిజ్య సంస్థలలో అనుభవము.<br>(బి) ఎనలిటికల్ మోడలింగులో ప్రత్యక్ష సామర్థ్యం.<br>(సి) వ్రాతపూర్వకమైన మరియు మౌఖిక మైన మంచి భావప్రకటనా నైపుణ్యాలు |

| | | |
|---|---|---|
| | (డి) ఆర్థిక విశ్లేషణ, మోడలింగు మరియు గణాంక మెళకువలు వంటి వాటిలో ప్రత్యక్ష సామర్థ్యం. | (డి) విద్యుత్ రంగంలో అనుభవము. |
| 5. సంచాలకులు (పరిపాలన) | (ఏ) గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయము నుండి పొందిన పట్టా<br>(బి) మానవవనరుల అభివృద్ధి మరియు సిబ్బంది వ్యవహారాలకు సంబంధించి యాజమాన్య స్థాయి పాలనా పదవిలో 15 సంవత్సరముల అనుభవము.<br>(సి) వ్రాతపూర్వకమైన మరియు మౌఖిక మైన మంచి భావప్రకటనా నైపుణ్యాలు. | ఏ) ప్రభుత్వ సంస్థ యాజమాన్యంలో అనుభవము.<br>(బి) కంప్యూటరు పరిజ్ఞానము.<br>(సి) ప్రభుత్వ ఖాతాలు (అక్కౌంటింగు) మరియు ఆదాయవ్యయ అంచనాల తయారీవిధానంలో పరిజ్ఞానము. |
| 6. మండలి సలహాదారు | (ఏ) గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయము నుండి పొందిన పట్టా<br>(బి) ఎలక్ట్రికలు ఇంజనీరింగు, న్యాయ, ఆర్థిక, అర్థ మరియు పాలనా శాస్త్ర రంగాలలో అనుభవము మరియు నైపుణ్యము.<br>(సి) వ్రాతపూర్వకమైన మరియు మౌఖికమైన మంచి భావ ప్రకటనా నైపుణ్యాలు. | ఏ) విద్యుత్ రంగంలో అనుభవము. |

| | | |
|---|---|---|
| 7. సంయుక్త సంచాలకులు (ఇంజనీరింగు) | (ఏ) ఎలక్ట్రికలు / విద్యుత్ ఇంజనీరింగులో పట్టా<br>(బి) ఉత్పాదన, ప్రసారణ మరియు పంపణీలకు సంబంధించిన పెద్ద విద్యుత్ సంస్థలలో యాజమాన్య స్థాయిలో 15 సంవత్సరముల అనుభవము. ఇందులో కనీసం మూడు సంవత్సరములు క్షేత్ర స్థాయిలో ఉండవలెను. | ఏ) విద్యుత్ వ్యవస్థ ప్రణాళికా అనుభవము.<br>(బి) ఇంజనీరింగు ఉద్యోగుల యాజమాన్యంలో అనుభవము |
| 8. సంయుక్త సంచాలకులు (న్యాయ) | (ఏ) గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయము లేక న్యాయ పాఠశాల నుండి న్యాయ శాస్త్రంలో పొందిన పట్టా<br>(బి) అడ్వకేటుగా ప్రాక్టీసు చేయుటకు అర్హత<br>(సి) 10 సంవత్సరముల వృత్తిపరమైన అనుభవము<br>(డి) వ్రాతపూర్వకమైన మరియు మౌఖికమైన మంచి భావప్రకటనా నైపుణ్యాలు | (ఏ) సంస్థలో లేక చట్ట నియంత్రణలో అనుభవము<br>(బి) విద్యుత్ రంగంలో పరిజ్ఞానము<br>(సి) కాంట్రాక్టు మరియు/లేక పాలనా చట్టంలో అనుభవము |
| 9. సంయుక్త సంచాలకులు (ట్యారిఫ్) (ఖాతాలు మరియు ఆర్థిక విశ్లేషణ) | (ఏ) వాణిజ్య శాస్త్రంలో పోస్టుగ్రాడ్యుయేటు పట్టా మరియు / లేక కాస్ట్అక్కౌంటెంటు<br>(బి) ఖాతాల/ఆర్థిక విశ్లేషణలో 10 సంవత్సరముల వృత్తిపరమైన అనుభవము | (ఏ) విద్యుత్ రంగంలో పరిజ్ఞానము మరియు/లేక అనుభవము<br>(బి) వ్రాతపూర్వకమైన మరియు మౌఖికమైన మంచి భావప్రకటనా నైపుణ్యాలు<br>(సి) వాణిజ్య సంస్థలలో అనుభవము |

| | | |
|---|---|---|
| | | (డి) వ్యాపార సంస్థల చట్టమునకు లోబడి వ్యాపార సంస్థల కొరకు ఖాతాల పరిజ్ఞానము<br>(ఇ) ప్రభుత్వ సంస్థల కొరకు ఖాతాల పరిజ్ఞానము |
| 10. సంయుక్త సంచాలకులు (ఆర్థికశాస్త్రం) | (ఏ) గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయము నుండి అర్థశాస్త్రంలో డాక్టరేటు, ఇందులో సూక్ష్మ ఆర్థికశాస్త్రంలో ప్రత్యేకీకరణ (విశిష్టాధ్యయనం)<br>(బి) ఆర్థికశాస్త్రవేత్తగా కనీసం 10 సంవత్సరముల వృత్తిపరమైన అనుభవము<br>(సి) ఆర్థిక విశ్లేషణ, నమూనా మరియు గణాంక మెళకువలు మరియు డేటాబేస్ సామర్థ్యాలలో ప్రత్యక్ష సామర్థ్యం<br>(డి) ట్యారిఫ్‌రూపరచన మరియు ధర తయారీకి సంబంధించి సిద్ధాంతపరమైన మరియు ఆచరణాత్మక గట్టి అవగాహన | ఏ) వ్రాతపూర్వకమైన మరియు మౌఖికమైన మంచి భావప్రకటనా నైపుణ్యాలు<br>(బి) సిబ్బంది యాజమాన్యంలో అనుభవము<br>(సి) ఖాతాల మరియు ఆర్థిక సూత్రాల పరిజ్ఞానము |
| 11. సంయుక్త సంచాలకులు ట్యారిఫ్ (ఇంజనీరింగు) | (ఏ) ఎలక్ట్రికలు / విద్యుత్ ఇంజనీరింగులో పట్టా<br>(బి) ఉత్పాదన, ప్రసారణ మరియు పంపిణీకి సంబంధించిన పెద్ద విద్యుత్ సంస్థలలో యాజమాన్య స్థాయిలో 10 సంవత్సరము ల వృత్తిపరమైన అనుభవము | (ఏ) విద్యుత్ రంగంలో పరిజ్ఞానము మరియు/లేక అనుభవము<br>(బి) వ్రాతపూర్వకమైన మౌఖికమైన మంచి భావప్రకటనా నైపుణ్యాలు |

| | | |
|---|---|---|
| | (సి) విద్యుత్ రంగ సంస్థలలో ట్యారిఫ్‌ల అభివృద్ధిలో అనుభవము | (సి) ఖాతాల పరిజ్ఞానము<br>(డి) వాణిజ్య సంస్థలలో అనుభవము |
| 12. సంయుక్త సంచాలకులు (సమాచార సాంకేతికశాస్త్రం) | (ఏ) ఎలక్ట్రికలు/కంప్యూటరు ఇంజనీరింగులో పట్టా లేక కంప్యూటరు సైన్సులో మాస్టర్సు డిగ్రీ<br>(బి) సమాచార సాంకేతికశాస్త్రం యాజమాన్యంలో 10 సంవత్సరముల అనుభవము<br>(సి) సిబ్బంది యాజమాన్యంలో అనుభవము<br>(డి) వ్రాతపూర్వకమైన మరియు మౌఖికమైన మంచి భావప్రకటనా నైపుణ్యాలు | ఏ) విద్యుత్ రంగంలో అనుభవము |
| 13. ఉప-సంచాలకులు (ఇంజనీరింగు) | (ఏ) ఎలక్ట్రికలు/విద్యుత్ ఇంజనీరింగులో పట్టా<br>(బి) ఉత్పాదన, ప్రసారణ మరియు పంపిణీకి సంబంధించిన విద్యుత్ సంస్థలో<br>(సి) ఉత్పాదన, ప్రసారణ మరియు పంపిణీ వ్యవస్థలలో ప్రత్యక్షంగా కార్యనిర్వహణ అనుభవము | (ఏ) వాణిజ్య వివాదాలు, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, మరియు /<br>(బి) విద్యుత్ ట్యారిఫ్ అంశాలలో అవగాహన<br>(సి) అర్థశాస్త్ర పరిజ్ఞానము<br>(డి) వ్రాతపూర్వకమైన మరియు మౌఖిక మైన భావప్రకటనా నైపుణ్యాలు |
| 14. ఉప-సంచాలకులు (న్యాయ) | (ఏ) గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయము న్యాయ పాఠశాల నుండి న్యాయ శాస్త్రంలో పొందిన పట్టా | (ఏ) సంస్థ లేక నియంత్రణలో అనుభవము |

| | | |
|---|---|---|
| | (బి) న్యాయవాదిగా అభ్యాసము చేయుటకు అర్హత<br>(సి) 5 సంవత్సరముల వృత్తిపరమైన అనుభవము<br>(డి) వ్రాతపూర్వకమైన మరియు మౌఖికమైన భావప్రకటనా నైపుణ్యాలు | (బి) విద్యుత్ రంగంలో పరిజ్ఞానము మరియు / లేక అనుభవము<br>(సి) న్యాయస్థానంలో దీనికి సంబంధించిన వ్యాజ్యాలలో అనుభవము<br>(డి) ఒప్పంద మరియు/లేక పాలనా చట్టంలో అనుభవము |
| 15. ఉప-సంచాలకులు/ ట్యారిఫ్ (ఖాతాలు ఆర్థిక విశ్లేషణ | (ఏ) ఖాతాలు / వాణిజ్య శాస్త్రంలో పట్టా, కాస్ట్ అక్కౌంటెంటు లేక చార్టర్డు అక్కౌంటెంటు<br>(బి) ఖాతాలు మరియు/లేక ఆర్థిక విషయాలలో 5 సంవత్సరాల వృత్తిపరమైన అనుభవము<br>(సి) వ్యాపారసంస్థల ఖాతాలు, ఆర్థిక విశ్లేషణ, నమూనా, స్ప్రెడ్‌షీటు మరియు డేటా బేస్ నైపుణ్యంతో సహా, ప్రత్యక్ష సామర్థ్యం | (ఏ) వ్రాతపూర్వకమైన మరియు మౌఖికమైన మంచి భావ ప్రకటనా నైపుణ్యాలు<br>(బి) సూక్ష్మ ఆర్థికశాస్త్రంలో పరిజ్ఞానము<br>(సి) విద్యుత్ రంగంలో పరిజ్ఞానము మరియు / లేక అనుభవము<br>(డి) మంచి అనుభవము కలిగిన అక్కౌంటెన్సీ సంస్థలో సభ్యత్వము |
| 16. ఉప-సంచాలకులు / ట్యారిఫ్ (ఆర్థికశాస్త్రం) | (ఏ) గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయము నుండి సూక్ష్మ ఆర్థికశాస్త్రంలో ప్రత్యేకీకరణతో అర్థశాస్త్రంలో పొందిన పట్టా<br>(బి) ప్రభుత్వశాఖలో లేక వాణిజ్య సంస్థలో ఆర్థికశాస్త్రవేత్తగా 5 సంవత్సరముల వృత్తి పరమైన అనుభవము | (ఏ) వ్రాతపూర్వకమైన మరియు మౌఖిక మైన మంచి భావప్రకటనా నైపుణ్యాలు<br>(బి) ఖాతాల మరియు ఆర్థిక సూత్రాలలో పరిజ్ఞానము |

| | | |
|---|---|---|
| | (సి) ఆర్థిక విశ్లేషణ, నమూనా, స్ప్రెడషీటు మరియు డేటాబేస్ నైపుణ్యంలో ప్రత్యక్ష సామర్థ్యం | (సి) విద్యుత్ రంగంలో పరిజ్ఞానము మరియు/లేక అనుభవము |
| 17. ఉప-సంచాలకులు/ ట్యారిఫ్ (ఇంజనీరింగు) | (ఏ) ఎలక్ట్రికలు / విద్యుత్ ఇంజనీరింగులో పట్టా<br>(బి) విద్యుత్‌రంగంలో ఉత్పాదన, ప్రసారణ మరియు పంపిణీకి సంబంధించి పెద్ద విద్యుత్ సంస్థలలో యాజమాన్య స్థాయిలో 5 సంవత్సరముల వృత్తిపరమైన అనుభవము | (ఏ) వ్రాతపూర్వకమైన మరియు మౌఖిక మైన మంచి భావప్రకటనా నైపుణ్యాలు<br>(బి) ఖాతాల పరిజ్ఞానము<br>(సి) విద్యుత్ రంగ సంస్థలలో ట్యారిఫ్‌ల అభివృద్ధిలో అనుభవము |
| 18. ఉప-సంచాలకులు/ (సమాచార సాంకేతిక పరిజ్ఞానం | (ఏ) ఎలక్ట్రికలు లేక కంప్యూటరు ఇంజనీరింగులో పట్టా లేక కంప్యూటరు సైన్సులో పోస్టు-గ్రాడ్యుయేటు పట్టా<br>(బి) సమాచార సాంకేతిక పరిజ్ఞానం యాజమాన్యంలో 5 సంవత్సరముల అనుభవము<br>(సి) వ్రాతపూర్వకమైన మరియు మౌఖికమైన భావప్రకటనా నైపుణ్యాలు | |
| 19. ఉప-సంచాలకులు | (ఏ) ఏదేని గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయము నుండి పట్టా<br>(బి) సిబ్బంది యాజమాన్యము మరియు పరిపాలనా విషయాలలో 5 సంవత్సరముల వృత్తిపరమైన అనుభవము<br>(సి) మంచి ఆంతరంగిక మరియు భావ ప్రకటనా నైపుణ్యాలు | (ఏ) ప్రభుత్వ సంస్థలో అనుభవము<br>(బి) భారతదేశంలో విద్యుత్‌రంగ సంస్కరణల కృషిలో పరిజ్ఞానము |

| | | |
|---|---|---|
| 20. ఉప-సంచాలకుల (చెల్లింపులు, ఖాతాలు) | (ఏ) చార్టర్డు అక్కౌంటెంటుగా 5 సంవత్సరముల అనుభవము లేక ఎస్.ఏ.ఎస్.పరీక్షలో ఉత్తీర్ణుడైన వ్యక్తి లేక ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సేవలో కనీసం 5 సంవత్సరముల సేవల అనుభవం కలిగిన వ్యక్తి<br>(బి) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము లేక భారతప్రభుత్వంలో కార్యాలయ ఆదాయ వ్యయ అంచనాలు మరియు వేతన బిల్లుల వ్యవహారాలలో 5 సంవత్సరముల అనుభవము. | (ఏ) ఏదేని గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయము నుండి పొందిన పట్టా<br>(బి) కంప్యూటరు నైపుణ్యం ముఖ్యంగా స్ప్రెడ్‌షీటు మరియు డేటాబేస్ నైపుణ్యం<br>(సి) వ్రాతపూర్వకమైన మరియు మౌఖిక మైన భావప్రకటనా నైపుణ్యాలు |
| 21. ఉప-సంచాలకులు (వినియోగదారుల సహాయం) | (ఏ) ఇంజనీరింగు లేక న్యాయశాస్త్రంలో పట్టా లేక ఏదేని ఇతర శాస్త్రంలో పోస్టుగ్రాడ్యుయేటు పట్టా<br>(బి) విద్యుత్ రంగంలో చివరి వాడకందార్లకు నేరుగా అనుసంధానం చేయబడిన ప్రాంతాలలో 5 సంవత్సరాల అనుభవము<br>(సి) వినియోగదారుల సమస్యలను పరిష్కరించటంలో ప్రత్యక్ష సామర్థ్యం<br>(డి) మంచి మౌఖికమైన భావ ప్రకటనా నైపుణ్యం | |

| | | |
|---|---|---|
| *22. మండలి కార్యదర్శికి కార్యనిర్వాహక సహాయకుడు | (ఏ) ఇంజనీరింగులో పట్టా లేక ఆర్థికశాస్త్రం, ఖాతాలు లేక పబ్లికు అడ్మినిస్ట్రేషనులో పోస్టుగ్రాడ్యుయేటు పట్టా<br>(బి) ప్రభుత్వ సంస్థ, రాష్ట్ర లేక కేంద్ర ప్రభుత్వంలో కనీసం 5 సంవత్సరముల అనుభవము | (ఏ) పాత్రికేయవిద్య లేక మాస్ కమ్యూనికేషనులో పట్టా లేక యోగ్యతా పత్రం |
| 23. సిబ్బంది పాలనా అధికారి | (ఏ) ఏదేని గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయము నుండి పట్టా<br>(బి) సిబ్బంది యాజమాన్యం మరియు పాలనా వ్యవహారాలలో 3 సంవత్సరముల వృత్తి పరమైన అనుభవము<br>(సి) ఆంతరంగిక మరియు భావప్రకటనా నైపుణ్యాలు | (ఏ) ప్రభుత్వసంస్థలో అనుభవము<br>(బి) భారతదేశంలో విద్యుత్ రంగ సంస్కరణలను గురించిన పరిజ్ఞానము |

* గమనిక: 1వ సవరణ ద్వారా ది. 25.4.2006 న సవరించబడినది.

## అనుబంధం - 2

## సహాయక సిబ్బంది కొరకు అర్హతలు

**1. ఆంతరంగిక కార్యదర్శి:**

గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయము నుండి ఏదేని శాస్త్రంలో పట్టభద్రుడు అయి ఉండవలెను. ప్రభుత్వంలోని ఏదేని శాఖాధిపతుల కార్యాలయంలో లేక ప్రభుత్వరంగ సంస్థలో కనీసం 3 సంవత్సరములు వ్యక్తిగత సహాయకుడు (పి.ఏ.) గా పనిచేసి ఉండవలెను. మరియు క్రమబద్ధ (రెగ్యులరు) కొలువులో 15 సంవత్సరముల అనుభవము ఉండవలెను. అతడు / ఆమె, కంప్యూటరులోని వర్డ్ ప్రోసెసింగులో మంచి పరిజ్ఞానము కలిగియుండవలెను.

**2. గణాధికారి:**

(ఏ) వాణిజ్యశాస్త్రంలో పట్టభద్రత

(బి) ఏదేని ప్రభుత్వంలో / ప్రభుత్వరంగ సంస్థలలో ఖాతాలు కార్యవ్యవహారాలలో 5 సంవత్సరముల అనుభవము.

(సి) కంప్యూటరుపై పనిచేయగలిగి యుండవలెను.

**3. భద్రతాధికారి:**

గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదేని శాస్త్రంలో పట్టభద్రుడు అయి ఉండి, మంచి శరీర దారుఢ్యం కలిగి యుండవలెను. మరియు ప్రభుత్వంలో / ప్రభుత్వరంగ సంస్థలలో భద్రతా కార్యనిర్వహణలో 5 సంవత్సరముల అనుభవము లేక సాయుధ బలగాలలో జె.సి.ఓ. గా పదవీ విరమణ చేసి 52 సంవత్సరముల వయస్సు మించకుండా ఉండవలెను.

**4. జూనియరు సిబ్బంది పాలనా అధికారి:**

(ఏ) ఏదేని శాస్త్రంలో పట్టభద్రత

(బి) సిబ్బంది మరియు పరిపాలనా విషయాలలో 3 సంవత్సరముల అనుభవము.

**5. క్యాషియరు:**

(ఏ) వాణిజ్యశాస్త్రంలో పట్టభద్రత

(బి) ఏదేని ప్రభుత్వంలో / ప్రభుత్వరంగ సంస్థలలో ఖాతా కార్యవ్యవహారాలలో 3 సంవత్సరముల అనుభవము.

(సి) కంప్యూటరుపై పనిచేయగలిగి యుండవలెను.

**6. స్టెనో-కం-కంప్యూటరు ఆపరేటరు:**

(ఏ) కనీస విద్యార్హతలు: గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయము నుండి ఏదేని శాస్త్రంలో పట్టభద్రుడు అయిఉండవలెను.

(బి) కంప్యూటరు నైపుణ్యం: కంప్యూటరు ఉపయోగించటంలో డిప్లొమా లేక డి.టి.పి. లో సర్టిఫికెట్టు కోర్సు చేసియుండవలెను. అతడు / ఆమె దత్తాంశ ప్రవేశనం (డేటా ఎంట్రీ), స్ప్రెడ్‌షీట్సులో తగిన అనుభవము కలిగియుండవలెను. మరియు ఎమ్ఎస్ విండోస్ 95/98 మరియు పైన, మంచి పరిజ్ఞానము మరియు నిర్వహణ అనుభవము కలిగియుండవలెను. కంప్యూటరుపై నిమిషమునకు కనీసం 40 పదములు టైపు చేయగలిగి యుండి ప్రింటు అవుట్లు కూడా తీయగలిగి ఉండవలెను.

(సి) న్యాయపరమైన, వాణిజ్యపరమైన మరియు సాంకేతికపరమైన విషయాలతో కూడిన వ్యాజ్యాలలో నోటింగు, డ్రాఫ్టింగు మరియు డిస్పోజలు వంటివి తెలిసియుండవలెను.

(డి) షార్టుహ్యాండు పరీక్ష: నిమిషమునకు కనీసం 80 పదములు వేగంతో షార్టుహ్యాండులో డిక్టేషను తీసుకొనగలిగి యుండవలెను.

(ఇ) స్టెనోగ్రఫీ మరియు కంప్యూటరు నిర్వహణలో ఒక సంవత్సరము అనుభవము కలిగియుండవలెను.

**7. గుమాస్తా-కం-కంప్యూటరు ఆపరేటరు / పి.ఏ:**

(ఏ) గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయము నుండి ఏదేని శాస్త్రంలో పట్టభద్రుడు అయి ఉండవలెను.

(బి) నోటింగు, డ్రాఫ్టింగులలో తగిన అనుభవము ఉండవలెను.

(సి) కంప్యూటరు నైపుణ్యం: కంప్యూటరు ఉపయోగించటంలో డిప్లొమా లేక డి.టి.పి. లో సర్టిఫికెట్టు కోర్సు చేసియుండవలెను. అతడు / ఆమె దత్తాంశ ప్రవేశనం (డేటా ఎంట్రీ), స్ప్రెడ్‌షీట్సులో తగిన అనుభవము కలిగియుండవలెను. మరియు ఎమ్ఎస్ విండోస్ 95/98 మరియు పైన, మంచి పరిజ్ఞానము మరియు నిర్వహణ అనుభవము కలిగియుండవలెను. కంప్యూటరుపై నిమిషమునకు కనీసం 40 పదములు టైపు చేయగలిగి యుండి ప్రింటు అవుట్లు కూడా తీయగలిగి ఉండవలెను.

(డి) 3 సంవత్సరముల అనుభవము కలిగియుండవలెను.

**8. లైబ్రేరియను:**

(ఏ) లైబ్రరీ సైన్సులో డిగ్రీ / డిప్లొమా

(బి) లైబ్రేరియనుగా 2 సంవత్సరముల అనుభవము

**9. రిసెప్షనిస్టు / టెలిఫోను ఆపరేటరు / కేర్‌టేకరు:**

(ఏ) కనీస విద్యార్హత: గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయము నుండి ఏదేని శాస్త్రంలో పట్టభద్రుడు అయి ఉండవలెను.

కంప్యూటరు నిర్వహణలో కనీస పరిజ్ఞానము ఉండవలెను. రిసెప్షను, కేర్‌టేకింగు, ఇపిఏబిఎక్స్, ఇంటర్‌కామ్ కనెక్షన్లు వంటి వాటిలో అనుభవము కలిగియుండవలెను.

(బి) ప్రభుత్వములో / ప్రభుత్వరంగ సంస్థలలో / ఖ్యాతిగాంచిన వ్యాపార సంస్థలో పనిచేసియుండవలెను.

**10. మెస్సెంజరు:**

తెలుగు, ఆంగ్లము వ్రాయగలిగి, చదువగలిగి యుండవలెను. మంచి శరీరధారుఢ్యం కలిగియుండి, ద్విచక్ర వాహనము నడుపుటకు అనుమతి కలిగి యుండవలెను.

**11. డ్రైవరు:** తేలికపాటి వాహనం నడుపుటకు అనుమతి కలిగియుండి కార్లు నడపటంలో 3 సంవత్సరముల అనుభవము ఉండవలెను. ట్రాఫిక్ నియమాలు, వాహనాల నిర్వహణపై తగిన పరిజ్ఞానము కలిగియుండి వాహనములు నడుపుటలో చిన్న చిన్న మరమ్మత్తులు చేయగలిగియుండవలెను. కంటి చూపు సాధారణముగా ఉండవలెను. ఆరోగ్యవంతుడై ఉండవలెను.

***12. బంట్రోత్తు:**

10వ తరగతిలో ఉత్తీర్ణుడై, సైకిలు త్రొక్కడం వచ్చి యుండవలెను. తేలికపాటి వాహనం నడపడానికి అనుమతి కలిగియుండి కార్లు నడిపే అనుభవం అదనపు అర్హతగా భావించబడును.

**13. సెక్యూరిటీగార్డులు:**

ఇంటర్మీడియట్ లేక తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణుడై యుండి మంచి శరీర దారుఢ్యం కలిగియుండవలెను. భద్రతా కార్యనిర్వహణలో ఒక సంవత్సరం అనుభవము గాని లేక మాజీ సైనికుడు గాని అయి ఉండవలెను.

=======

*నిబంధన నం.5/2013 ద్వారా "కార్యాలయ సబార్డినేటు" గా మార్చబడినది.

## అనుబంధము-3

## శిక్షించుటకు మరియు విజ్ఞప్తికి సమర్థ అధికారి

నిబంధన 4 (i) (ఏ) లో చేర్చిన అధికారులు మరియు ఉద్యోగుల విషయంలో:-

| | | | |
|---|---|---|---|
| I. | నియామక అధికారి | : | అధ్యక్షులు |
| II. | క్రమశిక్షణా అధికారి | : | అధ్యక్షులు |
| III. | అప్పీలు అధికారి | : | మండలి |
| IV. | సమీక్షా అధికారి | : | మండలి |
| | నిబంధన 4 (i) (బి) లో చేర్చిన అధికారులు మరియు ఉద్యోగుల విషయంలో | : | |
| I. | నియామక అధికారి | : | సంచాలకులు / పరిపాలన |
| II. | క్రమశిక్షణా అధికారి | : | సంచాలకులు / పరిపాలన |
| III. | అప్పీలు అధికారి | : | అధ్యక్షులు |
| IV. | సమీక్షా అధికారి | : | మండలి |

మండలి ఉత్తరువు ద్వారా జారీచేయబడినది

సం./-

కార్యదర్శి